www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | బుధవారం 9, సెప్టెంబర్, 2026

## ఖండిస్తే
# ఖేల్ ఖతమేనా..?

2 లో..





- కళ్యాణ్ ఎపిసోడ్ పై ఎందుకా మౌనం..?
- రూ.10 కోట్ల దోపిడీపై ఎమ్మెల్యే మూగనోము
- నిరుద్యోగులను మోసం చేస్తే నోరు మెదపరా..?
- నాడు దళిత బంధు.. నేడు నిరుద్యోగుల పాలిట రాబందు
- వసూళ్ల దందాపై వెంకట్రావు వైఖరి అమానవీయం
- సీసీ గలీజ్ వ్యవహారంతోతెల్లం గ్రాఫ్ డౌన్
- కాంగ్రెస్ చుట్టూ కలెక్షన్ల ఉచ్చు
- కోట్లు కొల్లగొడితే కనీస స్పందన కరువు
- కలెక్షన్లతో కనెక్షన్ ఉందేమో... బి ఆర్ ఎస్ ఆరోపణ
- బాధితులకు న్యాయం చేసే బాధ్యత ఎమ్మెల్యేది కాదా....?
- ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో సీసీ కళ్యాణ్ కలకలం
- తెల్లం వెంకట్రావు భవితవ్యం ప్రశ్నార్థకం..

నిరుద్యోగులు మోసం చేసి రూ. 10 కోట్లకు పైగా కాజేసిన సీసీ కళ్యాణ్ అమానవీయం వ్యవహారంపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మౌనంగా ఉండడం అనేక అనుమానాలకు భావిస్తుంది ఎమ్మెల్యే పి ఏ గా ఉంటూనే ఆయన పేరు వాడుకొని కోట్ల రూపాయలను కాజేసిన సీసీ తీరు ను తెల్లం వెంకట్రావు కనీసం ఖండించే ప్రయత్నం చేయకపోవడం వెనక ఆంతర్యం ఏమిటనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి స్వయానా ఎమ్మెల్యే సీసీ నే నిరుద్యోగులను మోసం చేసి డబ్బులు దండుకుంటే ఎమ్మెల్యే ఏమి జరిగ నట్లే ఉండటంపై ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ తీవ్ర విమర్శలు చేస్తోంది నిరుద్యోగుల నుండి ఉద్యోగాలు ఇప్పిస్తాననే పేరుతో సీసీ కళ్యాణ్ కోట్లల్లో చేసిన దోపిడి సంచలనంగా మారిన తరుణంలో ఒక ప్రజా ప్రతినిధిగా బాధితులకు అండగా ఉండాల్సిన ఎమ్మెల్యే ఈ విషయంలో మాత్రం మౌనాన్ని ఆశ్రయించడం అనుమానాస్పద అంశంగా మారింది.

నివాస్ బట్టు

## ఎస్ఐఆర్–2026 గడువు పొడిగింపు




2లో

**అక్టోబర్ 7 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరణ**

**రివైజ్డ్ షెడ్యూల్‌ను పకడ్బందీగా అమలు చేయాలి.**

**: జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు.**

**భద్రాద్రి న్యూస్ ములుగు**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (Special Intensive Revision--2026) కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను సవరించినట్లు : జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# టి ఎస్ ఎం డి సి వర్సెస్ మాఫియా

2 లో..






నివాస్ బట్టు

- అదనపు అవినీతిపై "పే"ఛీ"
- వా(క్రో )టా కోసం తగువులాట
- మాఫియా పై టీఎస్ఎండిసి అవినీతి బృందం ఒత్తిడి

# టి ఎస్ ఎం డి సి వర్సెస్ మాఫియా





ములుగు జిల్లాలో ఇసుక మాఫియా కు టిఎస్ఎండిసి లోని కొందరు అవినీతిపరులకు మధ్య అదనపు వసూళ్లకు సంబంధించిన వారు నడుస్తుందట. జిల్లాలోని వెంకటాపురం వాజేడు మంగపేట తదితర ప్రాంతాల్లో నడుస్తున్న ఇసుక రీచ్ లకు సంబంధించిన అదనపు వసూళ్లలో తమ వాటా పెంచాలంటూ అవినీతి అధికారులు కూర్చున్నారట. దీంతో పాపం కాంట్రాక్టర్లు తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. గత కొంతకాలంగా ఇసుక రీచ్ ల నుండి అదరపు బకెట్లు సీరియల్ వసూళ్లు లేవనే ప్రచారం బాగా జరిగినా ఇటీవల కాలంలో సీరియల్ పేరుతో కొన్ని రీచ్ లలో భారీగా వసూలు చేసినట్లు సమాచారం. ఎగస్ట్రా బకెట్లు కూడా నడుస్తున్నాయని తెలుస్తోంది ఈ నేపథ్యంలోని టీఎస్ఎండిసి లోని కొందరు అవినీతి పరులు అదనపు వస్తువులపై దృష్టి సారించారు. సీరియల్ డబ్బులతో పాటు అదనపు బకెట్ల రూపంలో వసూలు చేసే సొమ్ముల నుండి తమకు అదనంగా వాటా పెంచాలంటూ అవినీతి అధికారులు కూర్చున్నారట. దీంతో ఇసుక మాఫియా దిక్కుతోచని పరిస్థితిల్లో ఏమి చేయాలో అర్థం కాక తర్జనభర్జన పడుతున్నట్టు తెలుస్తోంది.. సీరియల్ ల పేరుతో సాగుతున్న వస్తువుల దందా వెనక అనేక వివాదాలు చోటుచేసుకుంటున్నాయి సీరియల్ లో మాటను ఎక్కువ డబ్బులు ఇచ్చే లారీలకు ముందుగా లోడింగ్ చేస్తూ మిగతా వారి పట్ల కొన్నిచోట్ల కాంట్రాక్టర్లు వివక్షత చూపుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది.. ములుగు జిల్లాలో నెలకొని ఉన్న ఇసుక మాఫియా వర్సెస్ టి ఎస్ ఎం డి సి వాటాల వ్యవహారంపై జిల్లా కలెక్టర్ దృష్టి పెడితే లో(రూ )పాయి కారికంగా జరుగుతున్న అనేక లొసుగులు వెలుగు చూసే అవకాశాలు ఉంటాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి అదనపు వాటా కోసం టిఎస్ఎండిసి లోని కొందరు అవినీతిపరులు మాఫియా పట్ల కఠినంగానే వ్యవహరిస్తు న్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తప్పులు కట్టడి చేయాల్సిన టిఎండిసినే వాటాల కోసం వెర్రెక్కే పనులు చేస్తే పట్టించుకునే నాధుడు లేకపోతే జిల్లా పాలన వ్యవస్థ ఉన్నట్టా లేనట్టా అని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

## రామప్ప దేవాలయ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం

శాస్త్రీయ అధ్యయనాలు, భద్రతా ప్రమాణాల సమగ్ర పరిశీలన అనంతరమే నిర్ణయం.

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరరావు

**భద్రత న్యూస్ ములుగు**



యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పాలంపేట ప్రత్యేక అభివృద్ధి ప్రాధికార సంస్థ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ మండల పరిధిలో చేపడుతున్న ఓపెన్‌కాస్ట్ మైనింగ్ పనుల వల్ల కాకతీయ రుద్రేశ్వర రామప్ప దేవాలయానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఓపెన్‌కాస్ట్ మైనింగ్ ఏర్పాటుకు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం మంజూరు అంశాలపై కమిటీ సభ్యులతో సమగ్రంగా చర్చించారు. ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌కు సంబంధించిన అంశాలపై ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని అభిప్రాయాలను వెల్లడించారు. రామప్ప దేవాలయ పరిరక్షణ, పర్యావరణం, శాస్త్రీయ అధ్యయనాలు, నిరంతర పర్యవేక్షణతోపాటు సంబంధిత నిబంధనలు, భద్రతా ప్రమాణాల పై విస్తృతంగా చర్చించారు. సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలను నమోదు చేశామని, అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, సింగరేణి భూపాలపల్లి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జీఎం జి. దేవేందర్, పర్యావరణ విభాగం జీఎం పి. సైదులు, ఎక్స్‌ప్లోరేషన్ జీఎం పంకజ్ కులశ్రేష్ఠ, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఆర్. సునీత, పురావస్తు శాఖ సహాయ సంచాలకురాలు బి. గంగాదేవి, భారత పురావస్తు సర్వేక్షణ శాఖ సీనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్లు అజిత్ ఎం.ఎస్., వంశీకృష్ణ జ్యోతి, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధులు జె. శ్రీధర్‌రావు, ఆచార్య ఎం.పాండురంగారావు, పాలంపేట సర్పంచ్ సీహెచ్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి రజని, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం. శివాజీ, ఇర్రిగేషన్ ఈ ఈ నారాయణ, వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు, ఎం పి డి ఓ రాజు, సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్-2026 గడువు పొడిగింపు

మొదటి పేజీ తరువాయి

పజలకు మరింత అవకాశం కల్పించేందుకు క్లెయిమ్స్, అభ్యంతరాల దాఖలు గడువును సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 7 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, తొలగింపులు, సవరణలు, చిరునామా మార్పు వంటి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ఇప్పటికే నోటీసులు అందుకున్న అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లు తప్పనిసరిగా విచారణకు హాజరై తమ వివరాలను సరిచేసుకోవాలని కోరారు. సవరించిన షెడ్యూల్ క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ: 17 ఆగస్టు -- 7 అక్టోబర్ నోటీసుల దశ, విచారణలు, క్లెయిమ్స్ - అభ్యంతరాల పరిష్కారం: 17 ఆగస్టు -- 5 నవంబర్ తుది ఓటరు జాబితా ప్రచురణ: 9 నవంబర్ జిల్లాలోని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (జు=ాలు), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ూజు=ాలు), సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు (దీూాలు) సవరించిన షెడ్యూల్‌ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో సవరించిన షెడ్యూల్‌పై విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఐఆర్-2026 కార్యక్రమ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు లోగా అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

## శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న 400 బుల్లెట్ సైలెన్సర్ల ధ్వంసం

**రోడ్డు రోలర్‌తో సైలెన్సర్లను తొక్కించి ధ్వంసం చేసిన ట్రాఫిక్ పోలీసులు**

**అడిషనల్ డీసీపీ రామానుజం**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8( భద్రాద్రి న్యూస్):-**

శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న బుల్లెట్ ద్విచక్ర వాహనాల సైలెన్సర్లపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నట్లు అడిషనల్ డీసీపీ రామానుజం తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్న బుల్లెట్ సైలెన్సర్లను పోలీస్ హెడ్ క్వాటర్స్ లో రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. వాహనదారులు తమ ద్విచక్ర వాహనాలకు కంపెనీ నిర్దేశించిన ఒరిజినల్ సైలెన్సర్లనే వినియోగించాలని, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను అమర్చుకుని ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దంతో వాహనాలు నడపడం, నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లను మార్చడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజల ప్రశాంతత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శబ్ద కాలుష్య నియంత్రణకు పోలీసుల చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో 1654 బుల్లెట్ సైలెన్సర్లను తొలగించి ధ్వంసం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10న వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహణ

**జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8 (భద్రాద్రిన్యూస్ ):**



సెప్టెంబర్ 10న ఉదయం 9 గంటలకు ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వీరనారీ చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా బిసి సంక్షేమ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

భద్రాద్రి న్యూస్

బుధవారం 9, సెప్టెంబర్, 2026

# స్వీపర్ కం స్కావెంజర్లకు పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే విడుదల చేయాలి




**జూలూరుపాడు/చంద్రుగొండ(భద్రాద్రి న్యూస్)ప్రతినిధి;**

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ కం స్కావెంజర్లకు పెండింగ్లో ఉన్నా వేతనాలు తక్షణమే విడుదల చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు డిమాండ్ చేశారు జూలూరుపాడులో స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఉదయం 9:30 నుంచి సాయంత్రం నాలుగున్నర వరకు పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనం అందించటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి వస్తున్న అరకొర వేతనాలు కూడా పాఠశాల కమిటీ చైర్మన్ లు పాఠశాల ప్రధానోపాధ్యాయుల పైన ఆధార పడవలసి వస్తుందని, ఆ విధంగా కాకుండా కార్మికుల అకౌంట్లోనే జీతాలు జమ చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. వీరిని పూర్తి కాలం కార్మికులుగా గుర్తించి కనీసం 12 వేల రూపాయల వేతనాలు ఇవ్వాలని, స్వీపర్ కం స్కావెంజర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గోపాలరావు డిమాండ్ చేశారు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11న ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ కం స్కావెంజర్ వర్కర్లు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు నిమ్మటూరు లక్ష్మయ్య, మండల అధ్యక్షులు నూణావత్ లక్ష్మణ్, పత్తిపాటి మేరీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**చంద్రుగొండ/జూలూరుపాడు(భద్రాద్రి న్యూస్)ప్రతినిధి:**

మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... లారీ డ్రైవర్గా జీవనం సాగిస్తున్న ముస్తఫా (50), చంద్రుగొండ వైపు నుండి వస్తూ తన ఇంటికి ఎదురుగా బైక్పై రోడ్డు దాటుతున్న క్రమంలో, కొత్తగూడెం వైపు నుంచి వేగంగా వస్తున్న ఆటో ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## స్పీకర్ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు సహించేది లేదు

**–తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలి**

**–చంద్రుగొండ మండల కాంగ్రెస్ డిమాండ్**



**చంద్రుగొండ/జూలూరుపాడు(భద్రాద్రి న్యూస్)ప్రతినిధి:**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లమోతు వెంకట రమణ ఆధ్వర్యంలో చంద్రుగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి పై భారీ ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ బొజ్యా నాయక్ మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్ను, అందులోనూ ఒక దళిత నాయకుడిని అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.

చంద్రుగొండ టౌన్ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి సురేష్ మాట్లాడుతూ.... తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలని, అలాగే ఎమ్మెల్సీ పదవి నుంచి తాతా మధును తొలగించాలని తుమ్మలపల్లి సురేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు





**జూలూరుపాడు/చంద్రుగొండ(భద్రాద్రి న్యూస్)ప్రతినిధి;**

ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలదండలు వేసి వినతిపత్రం (మెమోరాండమ్) సమర్పించిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఈ సందర్భంగా లకావత్ గిరిబాబు మాట్లాడుతూ... ప్రభుత్వం హామీలు ఇచ్చి వెయ్యి రోజులు గడిచినా ఇప్పటివరకు వాటిని తీర్చలేదని విమర్శించారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతోనే, బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి వినతిపత్రం అందజేశామన్నారు. “అయ్యా... మీరైనా ఈ ప్రభుత్వానికి కళ్లు తెరిపించి, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చూడండి” అని అంబేద్కర్ గారిని వేడుకున్నట్లు తెలిపారు. కేసీఆర్ పై బెదిరింపు వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న బెదిరింపు వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నేతలను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోవడం, ఎమ్మెల్యే తాత మధుసూదన్ గారితో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులను తప్పుడు కేసులతో వేధించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల మనసులు గెలుచుకోండి.. ప్రశ్నించే గొంతులను అణచివేయడం కాదు. కేసీఆర్ గారికి భద్రత కల్పించాలని, బెదిరింపు వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో వినతిపత్రం సమర్పించినట్లు లకావత్ గిరిబాబు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చాపలమడుగు రామ్మూర్తి, తాళ్లూరి రామారావు, బాదావత్ నరేష్ (ఉప సర్పంచ్), నిమ్మటూరి కనకయ్య (మాజీ ఉప సర్పంచ్), పురస్తపురవు రామకృష్ణ, ఇల్లంగి తిరుపతి, బండారి వెంకయ్య, పోతురాజు కృష్ణ, రామిశెట్టి వంశీ, రావుట్ల నరేష్ చారి, పోతిన్ని రాంబాబు, చింతపట్ల నరసింహారావు మరియు తదితరులు నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి..

**రాజ్యాంగ మీద ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి హామీలు అమలు చేయాలి**

**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మాని రామకృష్ణ**

**భద్రాచలం(భద్రాద్రి న్యూస్): సెప్టెంబర్ 07**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రాజ్యాంగాన్ని అవహేళన చేసినట్లు ఉన్నాయని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి రాజ్యాంగ విలువలు అవహేళన చేస్తూ పరిపాలన సాగిస్తున్నారని.. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం చెందిందని అన్నారు.. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను రానివ్వకుండా ఎమ్మెల్యేల అధికారాన్ని ముఖ్యమంత్రి చేతిలోకి తీసుకున్నారని ఎద్దేవా చేశారు.. రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలపై దాడులు

**ఎమ్మెల్యేలపై దాడులను ఖండించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు**

**భద్రాచలం(భద్రాద్రి న్యూస్): సెప్టెంబర్ 07**

రాష్ట్రంలో మహిళలపై, మహిళా ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేయించడం అప్రజాస్వామికం అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు అన్నారు. మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం ఆయన ఈ విధంగా మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల చేత మహిళలపై దాడులు, మహిళల చీరలు లాగించడమేనా వారికి ఇచ్చే ప్రాధాన్యత అని విమర్శించారు. రాహుల్ గాంధీ నల్ల టీ షర్టులను ధరించి, వాటిపై అధాని, అంబానీల ఫోటోలను ముద్రించి చట్ట సభలకు వెళ్లొచ్చు కానీ, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీ షర్టులను ధరించి అసెంబ్లీకి రావద్దని అనడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సమంజసం కాదని అన్నారు. కాంగ్రెస్ నేతలకు ఒక న్యాయం, మిగిలిన వారికి మరో న్యాయమా అంటూ ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికి రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని గుర్తు చేశారు. ప్రభుత్వం పిచ్చి చేష్టలు మానుకోవాలని అన్నారు. లేకపోతే బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం రూపం దాల్చితే ప్రభుత్వం తట్టుకోలేదని హెచ్చరించారు.



## తెలంగాణ ప్రజా కవి కాళోజీ రావు జయంతి సందర్భంగా.. రావులపల్లి రాంప్రసాద్ మాటల్లో...

**భద్రాచలం(భద్రాద్రి న్యూస్): సెప్టెంబర్ 07**



'అవని పై జరిగేటి అవకతవకలు జూచి ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు?'.. అంటూ, తోటి సమాజం ఎదుర్కుంటున్న కష్టాలను తన కన్నీటితో కలిపి పంచుకున్న తెలంగాణ మనసు కవి, ప్రజాకవి పద్మవిభూషణ్, కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళి.. తెలంగాణ జన జీవితానికి పర్యాయపదంగా నిలిచిన కాళోజీ జీవన ప్రస్థానమంతా, తెలంగాణ భాషను, యాసను, మేళవించి తెలంగాణ ఆత్మగౌరవ ప్రకటన దిశగా సాగిందన్నారు. పాలకుల అన్యాయం అక్రమాల పై ధిక్కారమే తన నైజమని చాటిన కాళోజీ సాహిత్య స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. కాళోజీ నారాయణ రావు గారి కృషిని గౌరవిస్తూ వారి జయంతిని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం "తెలంగాణ భాషా దినోత్సవం"గా ప్రకటించిందని గుర్తు చేశారు. తెలంగాణ సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన కవులు, రచయితలను ప్రతిఏటా "కాళోజీ నారాయణరావు" పురస్కారాలతో సత్కరించే సాంప్రదాయాన్ని ప్రారంభించారని వారి పేరుతో కాళోజి నారాయణ రావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం నెలకొల్పారని. రాష్ట్రం తో పాటు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న పాలకుల దుర్నీతిని ఎండగడుతున్న యువత, కాళోజీ స్ఫూర్తితో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.

**రావులపల్లి రాంప్రసాద్ నియోజక వర్గ ఇంచార్జ్**
**భద్రాచలం**

# తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు చేయాలి

**ఎస్సీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి**
**స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ శ్రేణులు**

**భద్రాచలం(భద్రాద్రి న్యూస్): సెప్టెంబర్ 07**



తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు గారి శాసన మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, రాష్ట్ర పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు. దళితులను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ రాజకీయ సంస్కృతిగా మారిందా? అని వారు ప్రశ్నించారు. ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతీరాల రవికుమార్ మాట్లాడుతూ.. దళిత సమాజానికి చెందిన స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ అహంకారానికి నిదర్శనమన్నారు. అసెంబ్లీకి రాకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజలకు సమాధానం చెప్పకుండా మీరు ఫామ్ హౌస్ లో ఉండి మీ ఎమ్మెల్సీలకు దళితులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయమని చెప్పి పంపిస్తున్నారా అని ప్రశ్నించారు.? దళిత సమాజ మనోభావాలను, రాజ్యాంగ విలువలను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలకు తాతా మధు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు రత్నం రమాకాంత్ మాట్లాడుతూ.. తాతా మధు ఎమ్మెల్సీగా ఎన్నిక కావడానికి దళిత ప్రజాప్రతినిధుల ఓట్లు అవసరమైన విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. అదే దళిత సమాజానికి చెందిన శాసనసభ స్పీకర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేయడం ఆయన రాజకీయ అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. చాట్ల రవికుమార్ మాట్లాడుతూ.. దళిత సమాజానికి చెందిన వ్యక్తి రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటైన శాసనసభ స్పీకర్ పదవిలో కొనసాగుతున్న సమయంలో ఆయనను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ఒక ప్రజాప్రతినిధిని అవమానించడం మాత్రమే కాదని, యావత్ దళిత సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి, దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే, చట్టపరమైన నిబంధనల ప్రకారం పోలీసులు విచారణ జరిపి, తప్పు నిర్ధారణ అయితే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.
"దళిత సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో మరింత పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతాం" అని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎండి జిందా, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీను, నాయకులు బంధం. శ్రీనివాస్ గౌడ్, సామ.శ్రీనివాసరావు, శీలం. రామ్మోహన్ రెడ్డి, బి.వీ. ఆర్ ఆర్. సింగ్ ,=. మాధవరావు, బత్తుల. సాంబయ్య ,గానుగ రమణ, మామిడి పుల్లారావు, బసవరాజు, రామకృష్ణ నాఖ అక్బర్, ఎన్.ఉదండు వార్డు సభ్యులు 12వ వార్డు కారం దుర్గారావు,15వ వార్డు సున్నం ఈశ్వరమ్మ, 18వ వార్డు జగ్గా. కుమారి, జిల్లా నాయకురాలు సరిత, పద్మాప్రియా, యూత్ కాంగ్రెస్ నాయకులు గాడి విజయ్, చింతీరాల అరుణ్ కుమార్, రాజేష్, అనిల్, సురేష్, అతదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఉత్తర్వులు ఉన్నా.. ఆగని వేధింపులు!

**భూమి మాదేనని కోర్టు ఆదేశాలు.. పోలీస్ ప్రొటెక్షన్ ఉన్నా దాడులు ఆగడం లేదంటున్న బాధితురాలు**

**చుంచుపల్లి, సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్):–**



చుంచుపల్లి మండలంలోని 27/2అ, 128/2అ, 128/3అ సర్వే నంబర్లలోని 1 ఎకరం 10 గుంటల భూమిపై కోర్టు ఉత్తర్వులు తమకు అనుకూలంగా ఉన్నప్పటికీ వేధింపులు కొనసాగుతున్నాయని బానోత్ మంగమ్మ ఆరోపించారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు పోలీస్ ప్రొటెక్షన్ తీసుకున్నా ప్రత్యర్థులు దాడులకు పాల్పడి, తిరిగి తమపైనే కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఫిర్యాదు చేసినా పట్టించుకోరా?**

తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ పదేపదే ఇబ్బందులకు గురిచేస్తున్నారని మంగమ్మ ఆరోపించారు. దాడులపై చుంచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో గత ఎనిమిది నెలలుగా పలుమార్లు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని వాపోయారు. కనీసం సంబంధిత వ్యక్తిని పిలిచి మందలించలేదని అసహనం వ్యక్తం చేశారు. తమ భూమిపై కోర్టు ఉత్తర్వులు, పోలీస్ రక్షణకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న ఆమె.. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయస్థాన ఆదేశాలను అమలు చేయడంతో పాటు తమకు రక్షణ కల్పించాలని కోరారు. తమపై జరిగిన దాడులు, ఫిర్యాదులు, కేసులపై సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తి గతంలో మరో స్థలం వివాదంలో మహిళను కారుతో ఢీకొట్టి గాయపరిచిన కేసులో జైలుకు వెళ్లి వచ్చినట్లు మంగమ్మ ఆరోపించారు. ఈ నేపథ్యంలో తనకు ప్రాణహాని ఉందని, అధికారులు వెంటనే స్పందించాలని ఆమె కోరారు.

# ఎమ్మెల్సీ తాత మధు అరెస్ట్ అప్రజాస్వామికం



**భద్రాద్రి న్యూస్ చర్ల**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంఎల్సి తాతమధు అక్రమంగా అరెస్టును చర్ల మండల బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రజలకు కోసం ఉద్యమాలు చేస్తుంటే కాంగ్రెస్ చూడ లేక ఓర్వ లేక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను అసెంబ్లీలోకి వెళ్ళనీయకుండా పోలీసులతో కొట్టించడం కింద పడేసి తొక్కడం మహిళ ఎంఎల్ఏలు అని చూడకుండా మెడ పట్టుకుని తోయడం చీరలు లాగి అవమానించడం చరిత్రలో ఎప్పుడు జరగని ఈ చర్యను చూసి తాతమధు గారు చేసిన వ్యాఖ్యలను పట్టుకుని ప్రజా సమస్యలకు పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు తాతమధు ఆ సందర్భంలో అన్న మాటలు స్పీకర్ బాధ కలిగించినట్లైతె తన వ్యాఖ్యలను వెనకకు తీసుకుంటున్నాను అని పత్రిక ముఖం తెలియజేసిన అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులైన మహిళలకే రక్షణ లేక పోతే సామాన్య మహిళల పరిస్థితి ఏంటి అని వారు ప్రశ్నించారు మహిళ ఎంఎల్ఏలకు జరిగిన అవమానం తెలంగాణ రాష్ట్ర మహిళలందరికి జరిగిన అవమానం కాబట్టి అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ వారు డిమాండ్ చేశారు.

# గణేష్ మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

**ముందస్తు సమాచారం ఆధారంగా సమర్థవంతమైన పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ ప్రణాళిక**
**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం ప్రతినిధి ,సెప్టెంబర్ 8( భద్రాద్రి న్యూస్):–**



గణేష్ మండపాల ఏర్పాటు, నిర్వాహకులు, కమిటీ సభ్యులు, మండపం ప్రాంతం, నిమజ్జన వాహనాలు తదితర వివరాలను నిర్వాహకులు జూశ్రీశ్రీఅఎవజూశీతీఖశ్రీ.ంజూశ్రీశ్రీఅఎవ.స్త్రశీజ.అఅ ఆన్‌లైన్ పోర్టల్‌లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. తెలంగాణ పోలీస్ అధికారిక పోర్టల్‌లో 2026 గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపుకు సంబంధించిన ఆన్‌లైన్ అప్లికేషన్ అందుబాటులో ఉందన్నారు. మండపాల వివరాలు ముందుగానే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండటం ద్వారా ప్రాంతాల వారీగా అవసరమైన పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన మార్గాల ప్రణాళిక, భద్రతా చర్యలను సమర్థవంతంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## జాతీయ స్థాయి భరతనాట్యం పోటీల్లో రెజొనెన్స్ విద్యార్థినుల ప్రతిభ

**సీనియర్స్‌లో జి. ధృతి ప్రథమ బహుమతి.. జూనియర్స్‌లో జి. లాస్యకు ద్వితీయ బహుమతి**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8( భద్రాద్రిన్యూస్ ):–**




సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి భరతనాట్యం పోటీల్లో ఖమ్మం వి.డి.ఓస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ విద్యార్థినులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. సీనియర్స్ విభాగంలో 10వ తరగతి విద్యార్థిని జి. ధృతి ప్రథమ బహుమతి సాధించగా, జూనియర్స్ విభాగంలో 6వ తరగతి విద్యార్థిని జి. లాస్య ద్వితీయ బహుమతి కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్రకుమార్, నీలిమ, కొండా శ్రీధర్ కుమార్ విద్యార్థినులను ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. చదువుతో పాటు కళలు, క్రీడలు తదితర అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని వారు ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ టి. గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ధృతి, లాస్యలను అభినందించారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం

**తాత మధు తక్షణమే భేషరతుగా క్షమాపణ చెప్పాలి: పల్లా కిరణ్ కుమార్**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8( భద్రాద్రి న్యూస్ ):**
నియమితులైన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అభ్యంతరకర పదజాలంతో దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యక్తిగతంగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు పల్లా కిరణ్ కుమార్ తెలిపారు. తాత మధు వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశ ప్రజల హక్కుల కోసం తన జ్ఞానాన్ని, జీవితాన్ని ధారపోసిన త్యాగమూర్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసి అవమానించిన హమారా ప్రసాద్‌పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దళితుల ఆత్మగౌరవం, వివక్షకు వ్యతిరేకంగా ఇప్పటికీ పోరాడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని కిరణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని, అవసరమైతే భారీ ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# టీఆర్‌పీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా దామళ్ళ సత్యనారాయణ

**20 ఏళ్ల రాజకీయ అనుభవానికి గుర్తింపు.. పార్టీ బలోపేతమే లక్ష్యం**






**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 7 (భద్రాద్రి న్యూస్):-**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా దామళ్ళ సత్యనారాయణ నియమితులయ్యారు. గత 20 ఏళ్లుగా క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగుతున్న ఆయనకు వివిధ రాజకీయ, సామాజిక ఉద్యమాల్లో పనిచేసిన అనుభవం ఉంది. గతంలో బీఎస్పీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా, తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దామళ్ళ సత్యనారాయణ బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థి, సామాజిక, రాజకీయ రంగాల్లో చురుకైన పాత్ర పోషించిన ఆయనను టీఆర్‌పీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. జిల్లాలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై మరింత చురుగ్గా పనిచేస్తానని సత్యనారాయణ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

### మల్లన్నకు కృతజ్ఞతలు

తనపై నమ్మకంతో ఖమ్మం జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్నకు దామళ్ళ సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తూ, పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేస్తానని సత్యనారాయణ తెలిపారు.

# సైక్లింగ్ ఛాలెంజ్‌లో 500 కిలోమీటర్ల దూరాన్ని పూర్తి చేసిన హెడ్ కానిస్టేబుల్ జి.జయరాజు

ఏజె పాడిల్స్ హన్మకొండ ఆధ్వర్యంలో నిర్వహించిన 30 రోజుల సైక్లింగ్ ఛాలెంజ్‌లో 500 కిలోమీటర్ల దూరాన్ని పూర్తి చేశారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన 80 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని సైతం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ (సీఏఆర్) అనంతయ్య చేతుల మీదుగా మెడల్ తో పాటు, ప్రశంస పత్రం అందుకున్న కేయూ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జయరాజ్,ను శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



# తండా వాసుల ఆరోగ్యానికి సం(పూర్ణ) రక్ష





**వైద్యం కోసం దూరం వెళ్లకుండా వారి చెంతకే కార్పొరేట్ వైద్యులు**

**గిరిజనుల ఆరోగ్యానికి అండగా సర్పంచ్ లావుడ్య పూర్ణచందులాల్**

**రేగళ్లపాడు తండాలో ఉచిత వైద్య శిబిరం.. 109 మందికి వైద్య సేవలు**

**ఖమ్మం సాయిరాం హాస్పిటల్ సహకారంతో హెల్త్ క్యాంపు ఏర్పాటు..**

**పేదల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యం.. సేవా కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన**

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 8 (భద్రాద్రిన్యూస్):-**
అనారోగ్యంతో బాధపడుతున్నా.. వైద్యుడిని సంప్రదించేందుకు ఆర్థిక స్తోమత లేక, ఆసుపత్రికి వెళ్లేందుకు రవాణా ఖర్చులకు లేక ఇబ్బందులు పడుతున్న పేద, గిరిజన కుటుంబాలకు 'మీ ఆరోగ్యం మా బాధ్యత' అనే భరోసా కల్పించేలా రేగళ్లపాడు తండా (పెద్ద తండా) గ్రామపంచాయతీ సర్పంచ్ లావుడ్య పూర్ణచందులాల్ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజలకు వైద్యం వారి గడప వద్దే అందించాలనే మానవీయ ఆలోచనతో మంగళవారం తండాలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యుల వద్దకు వెళ్లలేని వారికి వైద్యులనే గ్రామానికి రప్పించి సేవలు అందించడంతో ఈ కార్యక్రమం స్థానికంగా ప్రత్యేకతను సంతరించుకుంది. కాగా స్థానిక ప్రజానీకం సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.

### పేదల కోసం.. వైద్యం వారి ముంగిట్లోనే

జంగాల రాజేశ్వరరావు 'సేవ్ యువర్ లివర్' ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఖమ్మం సాయిరామ్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగింది. వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన ప్రజలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అవసరమైన వారికి వైద్య సలహాలు, తదుపరి చికిత్సకు సంబంధించిన సూచనలు అందించారు. సాధారణ ఆరోగ్య సమస్యల నుంచి ఎముకలు, కీళ్ల సమస్యలు, జీర్ణకోశ సమస్యలు, మధుమేహం, కంటి, చర్మ సంబంధిత సమస్యల వరకు వివిధ విభాగాల్లో వైద్య సేవలు అందించారు. మొత్తం 109 మంది ఈ శిబిరంలో వైద్య సేవలు పొందారు. వీరిలో 42 మంది ఎముకలు, కీళ్ల సమస్యలకు, 34 మంది సాధారణ వైద్యానికి, 12 మంది కంటి సమస్యలకు, 9 మంది జీర్ణకోశ సమస్యలకు, 7 మంది మధుమేహానికి, ఇద్దరు చర్మ సమస్యలకు, ఒకరు శస్త్రచికిత్సకు సంబంధించిన సమస్యతో వైద్యులను సంప్రదించారు.

### పేదల ఆరోగ్యానికి పూర్ణ అండ...

తండాలోనే వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో స్థానిక పేదలు, వృద్ధులు, మహిళలు వైద్యులను సులభంగా సంప్రదించే అవకాశం పొందారు. సాధారణంగా వైద్యం కోసం పట్టణాలకు వెళ్లాల్సి వచ్చే పరిస్థితిలో గ్రామంలోనే వైద్యులు అందుబాటులోకి రావడం తమకు ఎంతో ఉపయోగపడిందని పలువురు పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలనే అవగాహన కూడా ఈ శిబిరంతో పెరిగిందని స్థానికులు తెలిపారు. సాయిరామ్ ఆసుపత్రి తరఫున డా. సునీల్ కుమార్ జంగాల (ఎం.డి., డి.ఎం.), డా. స్వాతి జంగాల (ఎం.బి.బి.ఎస్., డి.డి.యాబ్) సహకారం అందించారు. డా. జాన్మియా, డా. తబస్సుమ్ వైద్య సేవలు అందించారు. జంగాల రాజేశ్వరరావు 'సేవ్ యువర్ లివర్' ఫౌండేషన్ డైరెక్టర్ సామ్యూల్ గెడ్డంతో పాటు నర్సులు, ఔషధ నిపుణులు, ప్రయోగశాల సాంకేతిక సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారు. అలాగే కంటి వైద్యానికి సంబంధించి సైట్ సేవర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా. కండె దేవేందర్, బృందం పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కాగా, ఆపరేషన్ అవసరం ఉన్న 7 గురిని ఖమ్మం లోని డా. అగర్వాల్ కంటి ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెడికల్ క్యాంపునకు వచ్చిన వారికి భోజన వసతి ఏర్పాటు చేశారు.

**పదవి కంటే.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యం : సర్పంచ్ పూర్ణ**
సర్పంచ్‌గా గ్రామాభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం పూర్ణచందులాల్ సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచింది. గ్రామంలోని పేదలు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడమే నిజమైన ప్రజాప్రతినిధి బాధ్యత అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. గ్రామంలో ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించి, అవసరమైన వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాలు మాత్రమే కాదని.. ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేలా చేయడమే అసలైన అభివృద్ధి అనే భావనకు రేగళ్లపాడు తండాలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం ప్రతీకగా నిలిచింది.

# దళిత స్పీకర్ ను అవమానించిన తాతా మధు ఎమ్మెల్సీ పదవి రద్దు చేయాలి

**తాతా మధుపై వెంటనే SC/ST అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల సాగర్ డిమాండ్**

**వెంకటాపురంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దగ్ధం**

**వెంకటాపురం, భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 8**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఆయన ఎమ్మెల్సీ పదవి రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిట్యాల సాగర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక గెస్ట్ హౌస్ నుంచి డప్పులతో నినాదాలు చేస్తూ అంబేద్కర్ సెంటర్ కు చేరుకుని తాతా మధు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దళిత సమాజాన్ని అవమానించడమేనని ఆరోపించారు. తాతా మధుపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఎమ్మెల్సీ పదవిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ప్రజా సమస్యలపై స్పందించకుండా ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని విమర్శిస్తూ వెంటనే ప్రతిపక్ష నాయకుడిగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మన్యం సునీల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిడెం సాంబశివరావు, మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెం సాయి, మాజీ జెడ్పీటీసీ పాయం రమణ, మాజీ ఎంపీటీసీ సీతాదేవి, ఆర్యే,ాణ. అన్వర్ జి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# డాక్టర్ లేరంటే ఓపీకి బ్రేక్.. పేదల ఆసుపత్రిలో రోగుల పాట్లు!

**వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే.. డాక్టర్ కోసం గంటల తరబడి నిరీక్షణ!**

**"వైద్యం కోసం వచ్చాం.. డాక్టర్ కోసం ఎందుకు వేచి చూడాలి?" -- రోగుల ఆవేదన**

**డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రుల బాట పడుతున్న రోగులు.. అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు**




**చర్ల సెప్టెంబర్ 8 : భద్రాద్రి న్యూస్**

పేద, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన రోగులు డాక్టర్ కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు సకాలంలో వైద్యుడి సేవలు అందకపోవడంతో కొందరు చేసేదేమీ లేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని రోగులు వాపోతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం అందుతుందని ఆశతో వచ్చిన పేద ప్రజలకు ఈ పరిస్థితి తీవ్ర ఇబ్బందిగా మారిందని చెబుతున్నారు. "వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చాం.. డాక్టర్ కోసం గంటల తరబడి ఎందుకు వేచి చూడాలి?" అంటూ రోగులు ప్రశ్నిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగుల పరిస్థితి ఏంటని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ అందుబాటులో లేని సమయంలో ఓపీ సేవలు ఎలా కొనసాగుతున్నాయి? రోగులకు ప్రత్యామ్నాయంగా వైద్య సేవలు అందించే ఏర్పాట్లు ఎందుకు చేయడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది రోగులకు సరైన సమాచారం ఇవ్వడంతో పాటు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. పేద ప్రజలకు ప్రధాన వైద్య ఆధారంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇటువంటి పరిస్థితులు నెలకొంటే.. ఇక పేదలు ఎక్కడికి వెళ్లాలంటూ రోగులు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రిలో వైద్యుల హాజరు, ఓపీ సేవలు, సిబ్బంది పనితీరుపై సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, రోగులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అంటే పేదలకు చివరి ఆశ్రయం.. అక్కడే వైద్యుడు అందుబాటులో లేకపోవడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

# గురువుల సేవలకు ఘన సత్కారం

**ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు దిగ్విజయం**

**వాసవి క్లబ్ -- వనిత క్రౌన్ ఆధ్వర్యంలో సీనియర్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**




**ఇల్లందు టౌన్,సెప్టెంబర్ 8 (భద్రాద్రిన్యూస్):-**

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వాసవి క్లబ్ ఇల్లందు, వనిత క్రౌన్ ఇల్లందు అధ్యక్షులు కటకం సత్యేంద్ర కుమార్ గారి మరియు కటకం అలేఖ్య గారి ఆధ్వర్యంలో నిర్వహించిన గురువందనం -- ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా, దిగ్విజయంగా జరిగింది. ఈ సందర్భంగా మెయిన్ రోడ్ గవర్నమెంట్ హై స్కూల్, జవహర్ స్కూల్, ప్రియదర్శిని స్కూల్, మార్గదర్శిని హై స్కూల్, మాంటిసోరి హై స్కూల్ మరియు ప్రైమ్ స్కూల్ లకు వెళ్లి ఆయా పాఠశాలల్లోని సీనియర్ ఉపాధ్యాయులను వారి సహచర ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జోన్ ఛైర్మన్ బోనగిరి రవి కిరణ్ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలకు సరైన దిశానిర్దేశం చేస్తూ, జ్ఞానంతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, మానవతా విలువలను నేర్పించే గురువుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, గురువులు జీవితానికి మార్గం చూపిస్తారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను వారి పాఠశాలల్లోనే, విద్యార్థులు మరియు సిబ్బంది సమక్షంలో సత్కరించడం ద్వారా గురువుల పట్ల సమాజానికి ఉన్న గౌరవాన్ని చాటిచెప్పే ప్రయత్నం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇల్లందు అధ్యక్షులు కటకం సత్యేంద్ర కుమార్, వనిత క్రౌన్ ఇల్లందు అధ్యక్షురాలు కటకం అలేఖ్య, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి తీర్థాల నాగరాజు, కోశాధికారి బోనగిరి రమేష్, వాసవి క్లబ్ ఆఫీసర్స్ జొన్నల ఉపేంద్రనాద్ గుప్తా , చంద్రుపట్ల రోషయ్య , యెలుగూరి మధుబాబు , జోన్ చైర్మన్ బోనగిరి రవి కిరణ్ , గ్రంధి సురేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే వాసవి క్లబ్, వనిత క్రౌన్ సభ్యులు, ఇల్లందు ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వాసవి క్లబ్ మరియు వనిత క్రౌన్ సభ్యులను అభినందించి, తమ పాఠశాలకే వచ్చి తమను సత్కరించడం ఎంతో ఆనందంగా, గౌరవంగా ఉందని తెలిపారు.

# అక్టోబర్ 4న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలు...

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రెడ్ క్రాస్ ఎన్నికల నిర్వహణపై అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమావేశం హనుమకొండలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలను అక్టోబర్ 4వ తేదీన నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి సంబంధించిన ఎన్నికల నిర్వహణ అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇతర అధికారులతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ కి సంబంధించిన ఎన్నికల నిర్వహణ గురించిన అంశాలపై కలెక్టర్ వివరాలు వెల్లడించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జడ్పీ సీఈవో శేషాద్రి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు పాపిరెడ్డి, వెంకటనారాయణ గౌడ్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లకు తోడుగా నిలిచి పాఠశాలల విద్యాభివృద్ధికి తోడ్పడాలి

**సపోర్టివ్ సూపర్‌విజన్‌తో ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేయాలి**

**డీఈఓ జి. సదానందం**





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8 (భద్రాద్రిన్యూస్ ):**

పాఠశాలల తనిఖీలను కేవలం లోపాలను గుర్తించే ప్రక్రియగా కాకుండా, ఉపాధ్యాయులకు అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందించేలా సపోర్టివ్ సూపర్‌విజన్ నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. సదానందం సూచించారు. ఉపాధ్యాయులకు స్నేహపూర్వక వాతావరణంలో అవసరమైన సహకారం అందిస్తూ పాఠశాలల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్యానల్ ఇన్‌స్పెక్షన్ బృందాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలోని సైన్స్ మ్యూజియంలో జిల్లా మానిటరింగ్ అధికారి అధ్యక్షతన ప్రైమరీ, యూపీఎస్ పాఠశాలల ప్యానల్ ఇన్‌స్పెక్షన్ టీంల కోఆర్డినేషన్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ జి. సదానందం ప్యానల్ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాస్థాయిలో మొత్తం 9 ఇన్‌స్పెక్షన్ ప్యానల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ప్యానల్‌లో ఒక ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు టీం లీడర్‌గా, ఇద్దరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ బృందాల సమన్వయం కోసం జిల్లాస్థాయిలో నలుగురు సభ్యులతో ఎఫ్ఎల్ఎన్ సెల్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షక బృందాలు సమర్పించే నివేదికలను, రోజువారీగా నిర్వహించే విద్యా కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని డీఈఓ తెలిపారు. పాఠశాలల విద్యా అభివృద్ధిలో ప్యానల్ ఇన్‌స్పెక్షన్ బృందాలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎఫ్ఎల్ఎన్ సెల్ లోగోతో కూడిన టీచర్లను డీఈఓ జి. సదానందం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి డీఎస్ఓ, సైన్స్ మ్యూజియం సభ్యులు వెంకటేశ్వర్లు, ఆదిత్య కుమార్, నవీన్ కుమార్, శ్యామలాల్, ప్రవీణ్, శ్రావణ్, సేవియా తదితరులు పాల్గొన్నారు.

# 13న హైదరాబాదులో జరిగే ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన భూమి పూజకు తరలిరండి



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్):**

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో వచ్చే ఆదివారం 13 వ తేదీ హైదరాబాదు ఉప్పల్ బగాయత్ లో జరగబోవు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన భూమి పూజ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొనాలని నాయకులు కోరారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నందున రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ పిలుపుమేరకు మన ఖమ్మం జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొనాలని సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం పులిపాటి ప్రసాద్ రావు, వనమా విశ్వేశ్వరరావు, చారుగుండ్ల లక్ష్మీ నరసింహమూర్తి,జిల్లా పాలకవర్గం గోళ్ళ రాధాకృష్ణమూర్తి, వనమా కిరణ్ కుమార్, నూకల శ్రీనివాస్ ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ నుండి అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ వారి పాలకవర్గం, తెలంగాణ రాష్ట్ర వివిధ కమిటీలలో పని చేస్తున్న నాయకులు, వైరా మండలం, కల్లూరు మండలం సత్తుపల్లి మండలం వేంసూరు మండలం మధిర మండలం బోనకల్ మండలం చింతకాని మండలం నేలకొండపల్లి మండలం ముదిగొండ మండలం రఘునాధపాలెం మండలం నుండి ఆయా మండలాల అధ్యక్షులు వారి కార్యవర్గం ఆర్యవైశ్య నాయకులు హాజరైనారు.

భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం 9, సెప్టెంబర్, 2026

# భూ రీ సర్వేను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి

### సీతారామ డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్ అంకిత్

### ఎస్ఐఆర్‌లో నోటీసులు, హియరింగ్స్, పత్రాల అప్‌లోడ్‌పై ప్రత్యేక దృష్టి





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్):**
భూ రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి తహసీల్దార్లు, సర్వే, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మండలాల వారీగా రీ సర్వే పురోగతిని సమీక్షించారు. రీ సర్వేలో గ్రామసభను మొదటి దశగా నిర్వహించి రైతులకు సర్వే విధానం, తేదీలు, భూ హద్దుల నిర్ధారణ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామసభలు పూర్తయిన వెంటనే గ్రామ సరిహద్దుల నిర్ణయం, హద్దుల గుర్తింపు, క్షేత్రస్థాయి సర్వే వంటి తదుపరి ప్రక్రియలను ఆలస్యం లేకుండా ప్రారంభించాలని ఆదేశించారు. కొన్ని గ్రామాల్లో గ్రామ సరిహద్దుల నిర్ణయం, హద్దుల స్థిరీకరణ, సర్వే పనులు కొనసాగుతున్నట్లు, మరికొన్ని గ్రామాల్లో గ్రామసభలు పూర్తయి తదుపరి ప్రక్రియకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు వివరించారు. పెండింగ్‌లో ఉన్న గ్రామాల్లో వెంటనే గ్రామసభలు నిర్వహించి సర్వే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లు, జీపీఓలు, వీఆర్ఓలను సమర్థవంతంగా వినియోగిస్తూ రోజువారీ లక్ష్యాలతో పనులు పూర్తి చేయాలన్నారు. పాత భూ రికార్డులు, మ్యాపులను పరిశీలించి భూ హద్దులు, సర్వే పాయింట్లు, కోఆర్డినేట్ల నమోదులో పూర్తి ఖచ్చితత్వం పాటించాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. సర్వే పూర్తయిన అనంతరం రైతులకు ఖచ్చితమైన హద్దులు, కోఆర్డినేట్లతో కూడిన భూ మ్యాప్ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### సీతారామ కెనాల్‌కు భూసేకరణ వేగవంతం

సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. మండలాల వారీగా భూముల వివరాలు, భూ హద్దుల నిర్ధారణ, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశాలను సమీక్షించారు. భూ యజమానులతో సమన్వయం చేసుకుంటూ సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, భూముల హద్దులను స్పష్టంగా నిర్ధారించి నిబంధనల ప్రకారం భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు సంబంధించి సమస్యలు, అభ్యంతరాలు ఉంటే వెంటనే గుర్తించి పరిష్కరించాలని, అవసరమైన శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.

### ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక పర్యవేక్షణ

జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసుల జారీ, హియరింగ్స్, సంబంధిత పత్రాల ఆన్‌లైన్ అప్‌లోడ్‌ను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాలవారీగా హియరింగ్స్ పురోగతిని పరిశీలించారు. చంద్రుగొండ మండలంలో 24 నోటీసులకు సంబంధించి హియరింగ్స్ నిర్వహించినప్పటికీ, సంబంధిత పత్రాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయకపోవడంతో సిస్టమ్‌లో పురోగతి నమోదు కాలేదని అధికారులు వివరించారు. హియరింగ్ నిర్వహించడంతో పాటు సంబంధిత పత్రాలను కూడా వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమీక్షలో ఎస్ఐఆర్ ప్రక్రియలో రాష్ట్రస్థాయి పురోగతి 62 శాతంగా ఉండగా, భద్రాచలం 57.51 శాతం, పినపాక 51 శాతం పురోగతి నమోదైనట్లు వెల్లడైంది. గుండాల, పాల్వంచ, పినపాక, అశ్వాపురం, అల్లపల్లి, చంద్రుగొండ, దమ్మపేట, కరకగూడెం తదితర మండలాల్లో నోటీసుల జారీ, హియరింగ్స్ పురోగతిని పరిశీలించారు. ఇప్పటికే నోటీసులు జారీ చేసిన కేసుల్లో హియరింగ్స్ నిర్వహించి, సంబంధిత పత్రాలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో నోటీసుల జారీ, హియరింగ్స్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని, నోటీసు జారీ నుంచి హియరింగ్, పత్రాల అప్‌లోడ్ వరకు ప్రతి దశను ప్రతిరోజూ పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు.

# ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కోరం కనకయ్య

### కోరం 65 వ జన్మదిన వేడుకలలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ గుజ్జర్లపూడి రాంబాబు షేక్ పతే మహమ్మద్

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8( భద్రాద్రి న్యూస్):–**
గతంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలు మరిచిన వారిలాగా కాకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల వారికి ఇల్లందు నియోజకవర్గానికి ముఖ్యంగా కామేపల్లి మండలానికి అనేక నిధులు తెచ్చి మండల అభివృద్ధి కి కృషి చేస్తున్న మహా వ్యక్తి శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, తోటకూరి శివయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు తదితరులు పేర్కొన్నారు.

మంగళవారం నాడు కామేపల్లి మండలం పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత యాజమాన్యం ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య 65వ జన్మదిన సందర్భంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ నేకల మల్లిబాబు యాదవ్ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ 2014లో మొదటిసారిగా ఇల్లందు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఆ తరువాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు జిల్లా పరిషత్ చైర్మన్ గా, 2023లో తిరిగి ఎమ్మెల్యేగా, ప్రస్తుతం తెలంగాణ శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ గా రాజకీయంగా అంచలంచెలుగా ఎదుగుతూ,



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అత్యంత ప్రియమైన నాయకుడిగా మచ్చలేని నాయకుడిగా, అభివృద్ధి కొరకు మంత్రులు, సీఎం వద్ద ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని, కామేపల్లి మండలానికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయటం జరిగిందని, అవసరమైన ప్రతి చోట బోర్లు వేయడం జరిగిందని అంతేకాకుండా 2014 నుండి వారి అడుగుజాడల్లో నడుస్తున్న నన్ను తన సొంత సోదరునిగా భావిస్తూ ప్రేమాభిమానాలు చూపిస్తున్న వ్యక్తి కోరం కనకయ్య అని, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న వ్యక్తిని చూసి ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, కనకయ్య గారు ఇలాగే అంచలంచెలుగా ఎదిగి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే రబ్బానీ పాషా, ఓ బిసి జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, తురక బిక్షం, బానోతు లక్ష్మ, దేరంగుల రామారావు, బండి ఉపేందర్ జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల లక్ష్మీనారాయణ, పగిడిపల్లి రాములు, చల్ల మల్లయ్య, అయూబ్, కిషన్, రాజు, గయాజ్, శ్రీను, కుమార్, సంత వ్యాపారస్తులు బేరగాళ్లు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మీ-సేవా కేంద్రాల్లో అధిక రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు



### పౌరులకు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సేవలు అందించాలి :: అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ములుగు జిల్లా

**భద్రాద్రి న్యూస్ ములుగు**
ములుగు జిల్లాలోని మీ–సేవా కేంద్రాలు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజలకు పారదర్శకంగా, నాణ్యమైన సేవలను అందించాలని శ్రీ సిహెచ్. మహేందర్ జీ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ములుగు గారు, మీ–సేవా నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో స్పష్టం చేశారు. మీ–సేవ సేవల పేరుతో ప్రభుత్వం నిర్ణయించిన రుసుముల కంటే అధికంగా వసూలు చేయడం, అనధికార మధ్యవర్తిత్వానికి పాల్పడటం, ప్రజల నుంచి అధిక మొత్తాలను వసూలు చేయడం వంటి చర్యలను ఇకపై ఏమాత్రం సహించబోమని ఆయన హెచ్చరించారు.



### ఫిర్యాదు వస్తే విచారణ -- నిరూపితమైతే శాశ్వత రద్దు::

మీ–సేవా కేంద్రంపై అధిక రుసుముల వసూళ్లు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలకు సంబంధించి ఫిర్యాదు అందిన వెంటనే విచారణ చేపడతామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ములుగు తెలిపారు. విచారణ సమయంలో అవసరమైతే సంబంధిత కేంద్రాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తామని, ఆరోపణలు నిజమని తేలితే మీ–సేవా ఫ్రాంచైజీ/అనుమతిని శాశ్వతంగా రద్దు చేయడంతో పాటు వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మీ–సేవా కేంద్రాలు ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా, పారదర్శకంగా అందించేందుకు ఏర్పాటు చేసినవని, వాటి విశ్వసనీయతను కాపాడే బాధ్యత ప్రతి మీసేవ కేంద్ర నిర్వాహకుడి పై ఉందని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ములుగు తెలిపారు. ప్రజల పట్ల బాధ్యతతో, నిజాయితీతో, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందించాలని వారు సూచించారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ఎలక్ట్రానిక్స్ సర్వీస్ డెలివరీ (జుూణ) గైడ్లెన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ప్రజలతో ప్రతి సందర్భంలోనూ మర్యాదపూర్వకంగా, సహనంతో మరియు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి అని సూచించారు. ప్రజల పట్ల దురుసు ప్రవర్తన లేదా అనుచిత ప్రవర్తనకు సంబంధించి పునరావృత ఫిర్యాదులు వచ్చినట్లయితే వాటిని తీవ్రంగా పరిగణించి, తగిన చర్యలు తీసుకోబడతాయి. మీసేవ కేంద్రాన్ని సాంకేతిక లేదా వ్యతిగతమైన కారణాల వలన తాత్కాలికంగా లేదా శాశ్వతంగా మూసివేయాల్సి వస్తే ముందస్తుగా జిల్లా పరిపాలనకు సమాచారం అందించాలి. ముందస్తు సమాచారం లేకుండా కేంద్రాలను మూసివేయడం తీవ్రంగా పరిగణించబడుతుందని అదనపు కలెక్టర్ ఆదేశించారు . మీసేవ మరియు ఆధార్ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తహసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెన ని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి, ఖణ×ణ(సదరం), బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు.

### మీ సేవ VLE\T ESD/మీ సేవ మార్గదర్శకాల ప్రకారం తమ కేంద్రాలను తప్పనిసరిగా నిర్వహించాలి. కేంద్రాల్లో క్రింది సౌకర్యాలు మరియు అంశాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలి:

1. సిటిజన్ చార్టర్ / నూతన రేట్ చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలి.
2. మీ సేవ అధికారిక లోగోలు స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేయాలి.
3. భూభారతి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి.
4. కేంద్రంలో పవర్ బ్యాకప్ సౌకర్యం ఉండాలి.
5. ప్రజల సౌకర్యార్థం తగినన్ని కుర్చీలు మరియు త్రాగునీటి సౌకర్యం కల్పించాలి.
6. కేంద్రానికి సంబంధించిన నేమ్ బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.
7. మీ సేవ కేంద్రాల్లో నిర్దేశించిన మీ సేవ ప్రత్యేక రంగులను మాత్రమే ఉపయోగించాలి.
8. పరిష్కారం కాల్ సెంటర్ 1100, సంబంధిత తహసీల్దార్ మరియు జుణవీ సంప్రదింపు నంబర్లను ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలి.
9. కేంద్రంలో తగిన వేగంతో పనిచేసే బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ సౌకర్యం ఉండాలి.

అలాగే, అన్ని ఆధార్ కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లోనే నిర్వహించాలి అని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపర్డెంట్ శివకుమార్, ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మరియు మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ మరియు ఆధార్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం 9, సెప్టెంబర్, 2026

# ఖండిస్తే ఖేల్ ఖతం మేనా...?







- కళ్యాణ్ ఎపిసోడ్ పై ఎందుకా మౌనం..?
- రూ.10 కోట్ల దోపిడీపై ఎమ్మెల్యే మూగనోము
- నిరుద్యోగులను మోసం చేస్తే నోరు మెదపరా..?
- నాడు దళిత బంధు.. నేడు నిరుద్యోగుల పాలిట రాబందు
- వసూళ్ల దందాపై వెంకట్రావు వైఖరి అమానవీయం
- సీసీ గలీజ్ వ్యవహారంతోతెల్లం గ్రాఫ్ డౌన్
- కాంగ్రెస్ చుట్టూ కలెక్షన్ల ఉచ్చు
- కోట్లు కొల్లగొడితే కనీస స్పందన కరువు
- కలెక్షన్లతో కనెక్షన్ ఉందేమో... బి ఆర్ ఎస్ ఆరోపణ
- బాధితులకు న్యాయం చేసే బాధ్యత ఎమ్మెల్యేది కాదా....?
- ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో సీసీ కళ్యాణ్ కలకలం
- తెల్లం వెంకట్రావు భవితవ్యం ప్రశ్నార్థకం..

మొదటి పేజీ తరువాయి

సాక్షాత్తు తన సీసీగా ఉంటూ రూ. 10 కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడిన కళ్యాణ్ వ్యవహారంపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ వ్యవహరిస్తున్న తీరు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రాజకీయానికి తీవ్ర నష్టం వాటిలే ప్రమాదం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తన దగ్గరే పని చేసే సీసీ నిరుద్యోగుల వద్ద నుండి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ కోట్ల రూపాయలు కాజేసిన వ్యవహారంపై ఎమ్మెల్యే అంటీ ముట్టనట్లుగా ఉండటం చూస్తే అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి . తన నియోజకవర్గంలో 10 కోట్ల భారీ దోపిడీ నిత్యం తన పక్కన ఉండే మనిషి చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించగా తెల్లం మాత్రం ఆ అంశాన్ని తేలిగ్గా తీసుకున్నట్లుగా అనిపిస్తుంది నిరుద్యోగుల ఉసురుపోసుకున్న సీసీ కళ్యాన్ విషయంలో ఆయన ఒక్క మాట కూడా మాట్లాడకుండా మౌనంగా ఉండడం వెనక ఆంతర్యం ఏమిటనే చర్చలు సాగుతున్నాయి.. సీసీ భారీ దోపిడీకి సంబంధించి ఎమ్మెల్యే గట్టిగా చర్యలకు డిమాండ్ చేస్తే లోపాయి కారి వ్యవహారాలే మైన బయటికి వస్తాయనే భయం ఏమైనా ఎమ్మెల్యేని వెంటాడుతుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆయన సీసీ ఇంత పెద్ద ఎత్తున కోట్లల్లో దోపిడీకి పాల్పడిన సంఘటన ఎమ్మెల్యేకి తెలియకుండా జరిగి ఉండదనే ఆరోపణలు ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ నుండి వస్తున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయలు వసూలు చేసిన వ్యవహారంలో ఆయా ప్రాంతాల్లోని కొందరు అధికార పార్టీ నాయకుల హస్తం సహకారం ఉందనేది జగమెరిగిన సత్యం. ఒక్కో ఉద్యోగానికి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్న క్రమంలో వసూళ్లకు సహకరించిన అధికార పార్టీ నేతలు ఎమ్మెల్యేకు తెలియకుండా ఈ వ్యవహారం అంతా జరగదనే ధైర్యంతోనే సీసీ కి అండగా ఉన్నారనేది వాస్తవిక పరిస్థితి. సీసీ కళ్యాణ్ చేసిన వసూళ్ల దందా వెనక కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం ఉన్నారని ఆరోపణ నేపథ్యంలో ఎమ్మెల్యే మౌనం పై ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఒక క్లారిటీ వచ్చేసింది. ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉండవు. ఈ క్రమంలో ఎమ్మెల్యే పేరు వాడుకుంటూనే సీసీ కళ్యాణ్ ఇన్ని కోట్లు వసూళ్లు చేయగలిగారని ఈ వ్యవహారంలో ఎమ్మెల్యేకు సంబంధం లేదంటే ఎవరు నమ్మే పరిస్థితి ఉండదంటూ బిఆర్ఎస్ ధ్వజమెత్తుతుంది. ఒకవేళ ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే సత్యవంతుడైతే తక్షణమే ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కళ్యాణపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వపరంగా సహకరించాలని నిరుద్యోగుల వద్ద నుండి తన సిసి వసూలు చేసిన కోట్ల రూపాయలను తిరిగి వారికి చెల్లించే బాధ్యత తీసుకుంటానని చెప్పాల్సిన అవసరం ఉందని గులాబీ నేతలు అంటున్నారు. ఈ మేరకు వారు పలుమార్లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేసినప్పటికీ ఎమ్మెల్యే మాత్రం మూగనోమును పాటిస్తున్నారు. ప్రస్తుతం ఆ మౌనమే కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పడేసింది. కళ్యాణ్ వ్యవహారంలో గట్టిగా ఖండిస్తే అధికార పార్టీలోని వసూళ్లకు సంబంధించిన లోపాయికారి అంశాలన్నీ వెలుగు చూస్తాయనే భయంతోనే అధికార పార్టీ నేతలు కళ్యాణ్ కి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడేందుకు ధైర్యం చేయడం లేదు. ఖచ్చితంగా స్పందించాల్సిన ఎమ్మెల్యే కూడా నిరుద్యోగుల ఉసురు పోసుకున్న కళ్యాణ్ తీరుపై పట్టింపులేనట్లుగానే ఉండడం భవిష్యత్ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ గడ్డ పరిస్థితులను ఎదుర్కొనే అవకాశాలు ఉంటాయనేది అటు ప్రతిపక్షాలతో పాటు ఇటు వాస్తవిక పరిస్థితులను అంచనా వేసే నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు సైతం అభిప్రాయపడుతున్నారు.

## భయమా.. వ్యూహాత్మక మౌనమా..?



### –ఎమ్మెల్యే తీరుపై రావులపల్లి మండిపాటు

**భద్రాచలం(భద్రాద్రి న్యూస్): సెప్టెంబర్ 07**

సీసీ కళ్యాణ వ్యవహారంపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ మౌనం వెనక భయం బాగుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయనే టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం భద్రాచలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తీరుపై ఆయన అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. నిరుద్యోగులను మోసం చేసిన తన సిసి కోటలో దోపిడీకి పాల్పడితే ఆ విషయంపై ఇప్పటికీ ఎమ్మెల్యే ఎలాంటి స్పందన లేకుండా అమానవీయమన్నారు. కళ్యాణ్ ఎపిసోడ్ పై ఆయన తన వాదన వినిపించకపోవడం వెనక లోగుట్టుగా ఉన్న నిజాలు బయటికి వస్తాయని భయమే అని అన్నారు. తెల్లం మూగనోము చూస్తుంటే తన సిసి చేసిన భారీ దోపిడీ వెనక ఆయన ప్రమేయం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అందుకే ఈ విషయాన్ని తెగేదాకా లాగకుండా వ్యూహాత్మక మౌనాన్ని వ్యవహరిస్తున్నారని విమర్శించారు ఉద్యోగాలు వస్తాయని ఆశతో నిరుద్యోగులు అప్పులు చేసి పొలాలు బంగారం అమ్ముకొని లక్షల్లో డబ్బు తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీ నేతల ద్వారా కళ్యాణ్ చేతిలో పెడితే వాటిని బెట్టింగ్లో పోగొట్టుకున్నట్లుగా నిర్ధారించేసి ఈ వ్యవహారాన్ని చాలా తేలిగ్గా సద్దుమణిగించే ప్రయత్నం చేసేయడం దారుణం అన్నారు. నిరుద్యోగులకు సిసి కొట్టేసిన డబ్బులను తిరిగి ఇప్పించే బాధ్యతను ఎమ్మెల్యే తీసుకోకపోతే నియోజకవర్గ ప్రజలు ఆయన క్షమించారంటూ మండిపడ్డారు. సమావేశంలో మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ మానే రామకృష్ణ సునీల్ తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ గారికి ప్రాణహాని కలిగించే కుట్రపై అన్ని మండల కేంద్రాల్లో పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు ఇవ్వాలి : రేగా



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 8( భద్రాద్రి న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ఉద్యమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారిని హత్య చేయడానికి కుట్ర జరిగిందనే ఆరోపణలు, అలాగే నిన్న అసెంబ్లీలో చోటుచేసుకున్న పరిణామాలు, షాద్‌నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ చేసిన తీవ్ర వ్యాఖ్యలు అత్యంత ఆందోళన కలిగించాయి.
ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు ఇవ్వాలని మిమ్మల్ని కోరుచున్నాను.
అసెంబ్లీలో రాజకీయపరమైన వాదనలను ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా ఉపయోగించి, అనంతరం పెద్ద సంఖ్యలో వాహనాల్లో వ్యక్తులను తీసుకొని కేసీఆర్ గారు నివాసముంటున్న ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వైపు వెళ్లడం, కేసీఆర్ గారిని చంపాలంటూ చేసినట్లు ప్రచారంలోకి వచ్చిన వ్యాఖ్యలు అత్యంత తీవ్రమైనవి. ఈ విషయానికి సంబంధించిన వీడియోలు టీవీ, సోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చిన నేపథ్యంలో పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలి.
గత కొంతకాలంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టడం, భయభ్రాంతులకు గురిచేయడం, మా నాయకులు కేటీఆర్ గారు, హరీశ్‌రావు గారిపై నిరాధారమైన ఆరోపణలతో కేసులు పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నాం.
అదేవిధంగా కేసీఆర్ గారిపై గతంలో చేసినట్లు ఆరోపించబడుతున్న తీవ్ర, అవమానకరమైన వ్యాఖ్యలు, అసెంబ్లీ వేదికగా చేసిన బెదిరింపు ధోరణి వ్యాఖ్యలను కూడా పోలీసులు పరిగణనలోకి తీసుకుని సమగ్రంగా విచారణ జరపాలి.
కాబట్టి జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలి.
కేసీఆర్ గారికి ప్రాణహాని ఉందనే అనుమానాలకు దారితీస్తున్న అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసీఆర్ గారికి తగిన భద్రతను వెంటనే పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.
ప్రతి మండలంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా, శాంతియుతంగా పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ గొంతుకను వినిపించాలి.

## ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



హసన్ పర్తి మండల కేంద్రంలోని ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సందర్శించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించి, ఆసుపత్రికి కావలసిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నత శ్రేణి ఆసుపత్రి అయినప్పటికీ సరైన వసతులు లేక అన్ని రకాల చికిత్సలు జరగడంలేదని బాధితులు తెలిపారు. ఆసుపత్రికి కావలసిన గదులను నిర్మించడానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరగా స్పందించిన కలెక్టర్ తప్పకుండా ఆర్థిక సహాయం చేయుటకు హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో చుట్టుపక్కల గ్రామాల నుంచి వస్తున్న పేషెంట్లకు సరైన వైద్యం అందించుటకు డాక్టర్స్, ఇతర సిబ్బంది, అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపింది. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజల మెప్పు పొందాలని ఆమె సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ కిరణ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం గగనతలానికి రెక్కలు

**విమానాశ్రయం కలకు వేగంగా అడుగులు**
**మణుగూరు సహా ప్రత్యామ్నాయ ప్రాంతాలపై ఏవీఎస్ బృందం పరిశీలన**
**హైదరాబాద్, ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక సాంకేతిక బృందాలు**
**కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు పాటు ఏవియేషన్ అధికారులతో చర్చించిన మంత్రి తుమ్మల**
**సాంకేతికంగా అనుకూలమైన ప్రాంతంపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**
**వారం, పది రోజుల్లో నివేదిక ఇస్తామన్న అధికారులు**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 8( భద్రాద్రి న్యూస్):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దశాబ్దాల కల అయిన విమానాశ్రయ ఏర్పాటుపై కదలికలు వేగం పుంజుకున్నాయి. విమానాశ్రయానికి అనువైన స్థలాన్ని గుర్తించేందుకు హైదరాబాద్, ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక ఏవీఎస్ అధికారులు, సాంకేతిక నిపుణుల బృందాలు మంగళవారం జిల్లాలో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాయి. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాలతోపాటు కొత్తగా మణుగూరు ప్రాంతాన్ని కూడా బృందం పరిశీలించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయా ప్రాంతాల్లో రన్‌వే నిర్మాణానికి అనువైన భూభాగం, భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, భూసేకరణ తదితర అంశాలను అధికారులు పరిశీలించారు.

### కేంద్ర మంత్రి మరియు ఏవియేషన్ అధికారులతో తుమ్మల చర్చలు...

కొత్తగూడెం విమానాశ్రయ ఏర్పాటుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మరియు ఏవియేషన్ అధికారులతో సమావేశమై చర్చించారు. జిల్లాలో విమానాశ్రయం అవసరం, ప్రజల చిరకాల ఆకాంక్ష, భద్రాచలం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు, పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధికి విమానాశ్రయం కలిగించే ప్రయోజనాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సాంకేతిక బృందం పరిశీలన అనంతరం నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు.

### మిగతా స్థలాలతో పాటు మణుగూరు కూడా పరిశీలన...

విమానాశ్రయ ఏర్పాటుకు గతంలో గుర్తించిన ప్రాంతాలతోపాటు తాజాగా మణుగూరు ప్రాంతాన్ని కూడా ప్రత్యేక సాంకేతిక బృందం పరిశీలించింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఏవీఎస్ అధికారులు, సాంకేతిక నిపుణులు మణుగూరు పరిసరాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి విమానాశ్రయ నిర్మాణానికి ఉన్న అనుకూలతలను అధ్యయనం చేశారు. రన్‌వే నిర్మాణానికి అవసరమైన భూభాగం, భౌగోళిక పరిస్థితులు, పరిసర ప్రాంతాల స్వభావం, విమానాల రాకపోకలకు ఉన్న అవకాశాలు, భూసేకరణ తదితర అంశాలను పరిశీలించారు. ఇప్పటికే గుర్తించిన ఇతర ప్రాంతాలతో మణుగూరు ప్రాంతాన్ని కూడా సాంకేతికంగా పోల్చి చూడనున్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని విమానాశ్రయ ఏర్పాటుకు అత్యంత అనుకూలమైన ప్రాంతాన్ని గుర్తించనున్నారు. అనుకూలత ఉంటే ముందుకు సాంకేతికంగా అనుకూలంగా ఉన్న ప్రాంతాన్ని గుర్తించి, విమానాశ్రయ ఏర్పాటుకు తగిన చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి తుమ్మల అధికారులను కోరారు. పరిశీలన పూర్తయిన అనంతరం వారం నుంచి పది రోజుల్లో సమగ్ర నివేదికను సమర్పిస్తామని అధికారులు తెలిపారు. నివేదికలోని సాంకేతిక అంశాల ఆధారంగా తదుపరి ప్రక్రియను వేగవంతం చేసే అవకాశం ఉంది.

### దశాబ్దాల కలకు కొత్త ఆశలు..

గతంలో గుర్తించిన కొన్ని ప్రాంతాలు సాంకేతిక కారణాలతో అనుకూలం కాకపోవడంతో విమానాశ్రయ ప్రతిపాదనకు ఆటంకాలు ఎదురయ్యాయి. తాజాగా ప్రత్యామ్నాయ ప్రాంతాల అన్వేషణ, ప్రత్యేక సాంకేతిక బృందాల క్షేత్రస్థాయి పరిశీలనతో ప్రాజెక్టుపై మళ్లీ ఆశలు చిగురించాయి. బృందం నివేదిక సానుకూలంగా వస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ నిర్మాణానికి తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉంది. విమానాశ్రయం ఏర్పాటైతే భద్రాచలం పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులతోపాటు జిల్లా పారిశ్రామిక, పర్యాటక రంగాలకు మరింత ఊతం లభించనుంది.

# మహిళా ఎమ్మెల్యేలపై చేయి వేయడం కాంగ్రెస్ అహంకారానికి పరాకాష్ట

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ మహిళా ప్రజాప్రతినిధులను అవమానిస్తారా?**
**బాధ్యులైన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి -- బడే నాగజ్యోతి,**
**భద్రాద్రి న్యూస్ ములుగు:**
మహిళా శాసనసభ్యుల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించిన ఘటనపై బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల చేత ఎన్నుకోబడిన మహిళా ఎమ్మెల్యేలపై చేయి వేయడం అంటే ప్రజాస్వామ్యంపై చేయి వేయడమేనని ఆమె అన్నారు.ఠములుగు నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి, లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ: "మహిళా శాసన సభ్యులపై చేయి వేయడం అంటే సిగ్గు సిగ్గు. ప్రజల చేత ఎన్నుకోబడిన మహిళా ప్రజాప్రతినిధులనే అవమానించే స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారడం అత్యంత దురదృష్టకరం. తెలంగాణ మంత్రులుగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి వంటి మహిళా ప్రజాప్రతినిధుల పట్ల అనుచితంగా వ్యవహరించడం ఇద్దరు ఎమ్మెల్యేలను అవమానించడం మాత్రమే కాదు.. యావత్ తెలంగాణ మహిళా సమాజాన్ని అవమానించడమే. ఎన్నికల సమయంలో మహిళలకు గౌరవం, భద్రత కల్పిస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా ప్రజాప్రతినిధులపైనే పోలీసు బలాన్ని ప్రయోగించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఇది ప్రజా ప్రభుత్వమా? లేక ప్రశ్నించే గొంతులను అణచివేసే కక్షపూరిత ప్రభుత్వమా? ప్రజల సమస్యలను ప్రశ్నించే ప్రతిపక్ష ఎమ్మెల్యేలను రాజకీయంగా ఎదుర్కోలేక పోలీసు బలంతో అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి పరాకాష్ట. ప్రశ్నించే గొంతును కొంతకాలం అణచవచ్చు.. కానీ ప్రజల ఆగ్రహాన్ని శాశ్వతంగా అణచలేరు. మహిళా ఎమ్మెల్యేల పట్ల




అనుచితంగా వ్యవహరించిన ఘటనపై ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి. మహిళా ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించినందుకు ప్రభుత్వం బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. మహిళలకు గౌరవం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆడబిడ్డలపైనే దౌర్జన్యానికి పాల్పడటం ఏం న్యాయం? తెలంగాణలో ప్రజాస్వామ్యం ఉందా? లేక కాంగ్రెస్ పాలనలో కక్ష్యల రాజ్యం నడుస్తోందా? అని ప్రశ్నించారు. చట్టసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు ప్రతి ఎమ్మెల్యేకు ఉందని, ఆ హక్కును కాలరాసే ప్రయత్నం ఎవరు చేసినా బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆమె స్పష్టం చేశారు. "మహిళా ప్రజాప్రతినిధులకే రక్షణ లేని పరిస్థితి తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రాష్ట్రంలోని సామాన్య మహిళలకు ఏం రక్షణ కల్పిస్తుంది?" అని ఆమె ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన ఘటనకు బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళా ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల గౌరవం కోసం.. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం.. బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ కుటుంబ సభ్యులు, మహిళాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ సైన్యం పోరాటం



**భద్రాద్రి న్యూస్ భద్రాచలం:**
1000రోజుల కాంగ్రెస్ దగా పాలనకు వ్యతిరేకంగా భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా వారం రోజులపాటు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాలపై నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనపై నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ సైన్యం వారం రోజులపాటు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కాదు.. రాక్షస పాలన నడుస్తోంది అని విమర్శించారు. బి ఆర్ ఎస్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపుగా వ్యవహరిస్తుందని రాహుల్ గాంధీ బ్లాక్ టీషర్ట్ వేసుకొని పార్లమెంట్‌కు వెళ్లవచ్చు.. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీషర్టు, నల్ల చీరలు ధరించి అసెంబ్లీకి వెళ్లకూడదా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ బయట ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ నేత తాతా మధు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు చేయడం సిగ్గుచేటని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు అభివృద్ధి కోసం పార్టీ మారానని చెప్పారని, ఇప్పటివరకు నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం నుంచి వాజేడు వరకు రోడ్లపై కనీసం తట్ట మట్టి కూడా పోయలేదని విమర్శించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయ అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజూ వేలాది ఇసుక లారీల రాకపోకల ద్వారా వస్తున్న ఆదాయం ఎవరి ఖాతాలోకి వెళుతుందో ప్రభుత్వం స్పష్టం చేయాలని ప్రశ్నించారు. తాళ్లపేరు ప్రాజెక్టు కుడి కాలువ, ఎడమ కాలువ పూడికతీత పనులను ఎందుకు ప్రారంభించలేదో ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భద్రాచలం నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఎమ్మెల్యే అధికారాన్ని ఆస్వాదిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు గులాబీ సైన్యం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాల్సిందే అని డిమాండ్ చేశారు.

**గులాబీ సైన్యానికి అభినందనలు**

వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనకు వ్యతిరేకంగా వారం రోజులపాటు నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను విజయవంతం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులు, యువజన విభాగం నాయకులు, అభిమానులకు వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ పోరాటం ఇక్కడితో ఆగదని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, కోటగిరి ప్రమోద్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, వార్డు మెంబర్ కావూరు గోపి, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, కొల్లం జయ ప్రేమ్ కుమార్, అయినవోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



అప్పుల బాధ, అనారోగ్య సమస్యలతో మనస్తాపం చెందిన ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఆత్మకూరు ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. నీరుకుళ్ల గ్రామానికి చెందిన ఎన్నుకు లక్ష్మయ్య (55) గత రెండేళ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతూ పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నాడు. వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చలేకపోతున్నానని, పంట దిగుబడి సరిగా రాక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తరచూ మనస్తాపానికి గురయ్యేవాడు. ఈ క్రమంలో మంగళవారం ఇంట్లో ఉన్న పురుగుల మందును తీసుకుని వ్యవసాయ బావి వద్దకు వెళ్లి తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న లక్ష్మయ్యను పక్కచేనులో ఉన్న లక్కను రాజు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య ఎన్నవు పద్మ ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన భర్త అప్పుల బాధ, అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొంది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

## గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి ప్రతిపాదిత స్థలాల పరిశీలన





**రెండు రోజులుగా ఏఏఐ సాంకేతిక బృందం క్షేత్రస్థాయి అధ్యయనం**

**తిమ్మంపేటలో పరిశీలనను పర్యవేక్షించిన కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) సాంకేతిక నిపుణుల బృందం రెండు రోజులుగా జిల్లాలోని ప్రతిపాదిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహిస్తోంది. విమానాశ్రయ ఏర్పాటుకు అనుకూలత, భౌగోళిక, భౌతిక, సాంకేతిక అంశాలను బృందం సమగ్రంగా అధ్యయనం చేస్తోంది. మంగళవారం ములకలపల్లి మండలం తిమ్మంపేటలో జరుగుతున్న పరిశీలనను జిల్లా కలెక్టర్ అంకిత్ ఏఏఐ బృంద సభ్యులతో కలిసి పర్యవేక్షించారు.
జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి సంబంధించి సుజాతానగర్ మండలంలోని సీతంపేట, సుజాతానగర్, దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం, ములకలపల్లి మండలంలోని చాపరాలపల్లి, దమ్మపేట మండలంలోని పాల్వంచ/దమ్మపేట, చుంచుపల్లి మండలంలోని పెనగడప ప్రాంతాలను ప్రతిపాదిత ప్రాంతాలుగా గుర్తించారు.

**రన్‌వే, అప్రోచ్ ప్రాంతాలపై ప్రత్యేక అధ్యయనం**

ఏఏఐ సభ్యులు భరత్‌రెడ్డి, ఎం.డి. ఏవియేషన్ నేతృత్వంలోని సాంకేతిక బృందం ప్రతిపాదిత ప్రాంతాల్లో భూమి స్వభావం, ఎత్తుపల్లాలు, కొండలు, అటవీ ప్రాంతాలు, నీటి ప్రవాహ మార్గాలు, రహదారులు, రైల్వే మార్గాలు, విద్యుత్ లైన్లు తదితర అంశాలను పరిశీలించింది. రన్‌వే ఏర్పాటుకు అవసరమైన ప్రాంతం, విమానాల అప్రోచ్ మార్గం, పరిసరాల్లోని అడ్డంకులపై సాంకేతికంగా అంచనా వేస్తోంది. గతంలో మ్యాప్‌ల ఆధారంగా సుమారు 500 ఎకరాల విస్తీర్ణాన్ని పరిశీలించినప్పటికీ, రన్‌వే, అప్రోచ్, ఇతర అనుబంధ సౌకర్యాల కోసం అదనపు ప్రాంతం అవసరమయ్యే అవకాశాలను కూడా బృందం పరిశీలిస్తోంది. ముఖ్యంగా అప్రోచ్ ప్రాంతానికి సుమారు 1.5 కిలోమీటర్ల వరకు అదనపు స్థలం అవసరమయ్యే అవకాశాలను అధ్యయనం చేస్తున్నట్లు తెలిపింది.

**రైల్వే, విద్యుత్ లైన్ల ప్రభావంపై పరిశీలన**

కొన్ని ప్రతిపాదిత ప్రాంతాల్లో రైల్వే మార్గం సమీపంలో ఉండటాన్ని కూడా సాంకేతిక బృందం పరిశీలించింది. సత్తుపల్లి గూడ్స్ రైల్వే లైన్ ప్రతిపాదిత ప్రాంతానికి సుమారు 100 నుంచి 120 మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాల్లో రన్‌వే దిశ, విమానాల అప్రోచ్‌పై దాని ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నారు. రైల్వే విద్యుదీకరణ వ్యవస్థ వల్ల ఏర్పడే విద్యుదయస్కాంత ప్రభావాలు విమానాశ్రయ కమ్యూనికేషన్, నావిగేషన్ పరికరాలపై ప్రభావం చూపే అవకాశాలను కూడా పరిశీలించనున్నారు. దుమ్ముగూడెం ప్రాంతంలోనూ క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టిన బృందం ప్రధాన రహదారి నుంచి ప్రతిపాదిత ప్రాంతానికి ఉన్న మార్గం, అటవీ ప్రాంతం, భూమి ప్రొఫైల్, పరిసర అడ్డంకులను పరిశీలించింది. భవిష్యత్‌లో రహదారులు, వంతెనల అభివృద్ధితో కనెక్టివిటీ మెరుగుపడే అవకాశాలను కూడా పరిగణనలోకి తీసుకోనుంది.

**కొండలు, నీటి ప్రవాహ మార్గాలపై అధ్యయనం**

ప్రతిపాదిత ప్రాంతాల్లో ఉన్న చిన్న కొండలు, మట్టి మడులు, ఎత్తైన ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు విమానాశ్రయ నిర్మాణంపై చూపే ప్రభావాన్ని బృందం పరిశీలిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో 10 నుంచి 15 మీటర్ల ఎత్తు కలిగిన చిన్న కొండలు ఉన్నట్లు గుర్తించి, వాటిని తొలగించడం లేదా భూమిని సమతలీకరించడం సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయనుంది. అదేవిధంగా వాగులు, కాలువలు, నీటి ప్రవాహ మార్గాలు రన్‌వే నిర్మాణంపై చూపే ప్రభావం, డ్రైనేజీ ఏర్పాట్లు, భూమి ఆకృతి ఆధారంగా రన్‌వే దిశను మార్చే అవకాశం తదితర అంశాలను కాంటూర్, టోపోగ్రాఫికల్ మ్యాప్‌ల ఆధారంగా పరిశీలించనున్నారు. బ్లాక్ కాటన్ సాయిల్ వంటి మట్టి రకాలు ఉన్న ప్రాంతాల్లో భూసాంకేతిక పరిస్థితులు, అటవీ భూములు, పర్యావరణ అనుమతులు, చెట్ల తొలగింపు తదితర అంశాలపై కూడా సంబంధిత శాఖల నుంచి వివరాలు సేకరించనున్నారు.

**సాంకేతిక డేటాతో సమగ్ర విశ్లేషణ**

విమానాశ్రయ స్థల ఎంపికలో భూమి విస్తీర్ణంతో పాటు రన్‌వే దిశ, విమానాల అప్రోచ్ మార్గం, కొండలు, అటవీ ప్రాంతాలు, నీటి ప్రవాహ మార్గాలు, రైల్వే--రహదారి మార్గాలు, విద్యుత్ లైన్లు, గాలి వేగం--దిశ, వర్షపాతం, భూసాంకేతిక పరిస్థితులను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోనున్నట్లు ఏఏఐ సాంకేతిక బృందం తెలిపింది.
క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలను కాంటూర్, టోపోగ్రాఫికల్ మ్యాప్‌లు, గత 10 నుంచి 40 సంవత్సరాల వర్షపాతం వివరాలు, గాలి వేగం--దిశ డేటాతో అనుసంధానం చేసి సాఫ్ట్‌వేర్ ఆధారిత విశ్లేషణ, సిమ్యులేషన్ నిర్వహించనున్నారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, కమ్యూనికేషన్ వ్యవస్థలు, సివిల్ ఇంజినీరింగ్ తదితర అంశాలను వేర్వేరుగా పరిశీలించి సమగ్ర సాంకేతిక సాధ్యాసాధ్యాలను అంచనా వేయనున్నారు.

**6-8 వారాల్లో సాధ్యాసాధ్యాల నివేదిక**

క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించిన అంశాలను ఏఏఐ బృంద సభ్యులు కలెక్టర్ అంకిత్‌కు వివరించారు. ప్రతిపాదిత ప్రాంతాలకు సంబంధించిన రెవెన్యూ, సర్వే, అటవీ, రహదారులు, రైల్వే, భౌగోళిక, వాతావరణ వివరాలను సాంకేతిక బృందానికి అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
పూర్తిస్థాయి సాంకేతిక అధ్యయనం, డేటా విశ్లేషణ, సిమ్యులేషన్ తదితర ప్రక్రియలకు సుమారు 6 నుంచి 8 వారాల సమయం పట్టే అవకాశం ఉందని బృందం తెలిపింది. అనంతరం సమగ్ర సాంకేతిక సాధ్యాసాధ్యాల నివేదికను రూపొందించనుంది.

**తుది స్థలంపై ఇంకా నిర్ణయం లేదు**

ప్రస్తుతం జరుగుతున్న క్షేత్రస్థాయి పరిశీలన ప్రాథమిక సాంకేతిక అధ్యయనంలో భాగమేనని అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఏ ప్రతిపాదిత ప్రాంతాన్నీ తుది విమానాశ్రయ స్థలంగా ఎంపిక చేయలేదన్నారు. ఏఏఐ సాంకేతిక నివేదిక, సంబంధిత శాఖల అనుమతులు, భౌగోళిక--పర్యావరణ అంశాలు, భవిష్యత్ కనెక్టివిటీ తదితర అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో కొత్తగూడెం ఆర్డీవో మధు, సీపీఓ సునీత, ములకలపల్లి తహసీల్దార్ స్వాతిబిందు, ఆర్అండ్‌బీ అధికారి నాగేశ్వరరావు, సర్వే అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.